క్లుప్తంగా

20 నుంచి నూకాలమ్మ ఉత్సవాలు



సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

భీమునిపట్నం: భీమిలి గ్రామదేవత నూకాలమ్మవారి ఉత్సవాలకు బుధవారం చాటింపు వేడుక నిర్వహించనున్నామని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వాసుపల్లి ఎల్లాజీరావు తెలిపారు. కమిటీ సభ్యులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం రాత్రి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజల తర్వాత గరగను గ్రామంలో ఊరేగిస్తామన్నారు. తర్వాత అమ్మవారి చదును పట్టు వద్ద గరగను ఉంచుతారని తెలిపారు. ఉత్సవాలు 20వ తేదీ నుంచి 23 వరకు నిర్వహిస్తామని తెలిపారు. కమిటీ ప్రధాన కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్‌నాయుడు, కోశాధికారి కాసరపు ఎల్లాజీ, నమ్మి శేషాద్రి యాదవ్, ముమ్ముడిశెట్టి సునీల్ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమంజనంలో అధికారులు, ఆలయ సిబ్బంది

కొమ్మాది: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి, గోదాదేవి, శ్రీవారి ఆలయం, హనుమాన్ ఆలయాన్ని శుద్ధి చేశారు. ఏడాదికి మూడుసార్లు నిర్వహించే ఈ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంను ఆలయ వార్షికోత్సవానికి ముందు మంగళవారం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమంజనం అనంతరం మధ్యాహ్నం 1 గంట నుంచి భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో రమేష్, హోమ్ గార్డ్స్ కమాండెంట్ ఎస్‌బీ రామ్మోహన్, ఇన్‌స్పెక్టర్లు సూర్యనారాయణరాజు, శేషుబాబు, టీటీడీ అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

4వ వార్డులో సేవా కార్యక్రమాలు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డులో కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు జన్మదినం సందర్భంగా మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉప్పాడలో వృద్ధులకు చీరల పంపిణీ, హయగ్రీవ మందిరంలో ప్రత్యేక పూజలు, వారీజా నేత్ర విద్యాలయంలో అంధ విద్యార్థులకు అన్నసంతర్పణ చేశారు. వార్డు అధ్యక్షుడు పాల రమణారెడ్డి, ఎరుసు అప్పలకొండరెడ్డి, సాడి రమణ, వరహాలు, దేవాడ నాయుడు, మేరుగు చిన్నారావు, రామకృష్ణ, సన్యాసిరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉయ్యాల ఉత్సవం

పద్మనాభం: పద్మనాభంలో అనంతుని కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం అనంతుని ఉయ్యాల (డోలోత్సవం) ఉత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. కుంతీ మాధవ స్వామి ఆలయంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత అనంతుని ఉత్సవ విగ్రహాలను పల్లకీలో జిల్లా పరిషత్ బంగ్లా సమీపంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన డోలా మండపానికి తీసుకెళ్లారు. అక్కడ అర్చక స్వాములు విశేష పూజలు నిర్వహించిన తర్వాత ఉయ్యాల ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, తులసి లక్ష్మి, తాలాడ పద్మనాభం, కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యురాలు కంటుబోతు లక్ష్మి, కంటుబోతు ఎర్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

తగరపువలస: చిట్టివలస పెట్రోల్ బంకు వద్ద శ్రీ సంపత్ వినాయక మినీ గూడ్స్ వెహికల్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం కాంతమ్మ అనే నిరుపేద మహిళకు నిత్యావసర సరకులు అందించారు. ప్రతి నెల కార్మికుల చేయూతతో పేదలకు తమవంతు సాయంగా బియ్యం, నిత్యావసర సరకులు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెంపాడ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా సుధాకర్ గెలుపు ఖాయం

వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

పీఎం పాలెం: ఎమ్మెల్సీగా సుధాకర్ గెలుపును కానుకగా ఇచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పరిపాలన రాజధానికి ఘన స్వాగతం పలుకుదామని వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. పీఎం పాలెంలోని వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో ఉత్తరాంధ్ర కళింగ వైశ్యుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీగా సుధాకర్ గెలుపు ఖాయమని, మనం సాధించాల్సిన అత్యధిక మెజారిటీయే అన్నారు. నీతి నిజాయితీలకు మారుపేరుగా నిలిచిన కళింగ వైశ్యులు తమకు అండదండలు అందజేయాలని కోరారు. కళింగ వైశ్యుల ఆర్థిక, సామాజిక ప్రగతికి తనవంతు కృషి చేస్తానన్నారు. జాతీయ బీసీ సంఘాల అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు రాజకీయంగా అధిక ప్రాధాన్యత సీఎం జగన్ ఉదార దృష్టితో సాధ్యమైందన్నారు. 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 బీసీలకు కేటాయించారని పేర్కొన్నారు. ఆర్య వైశ్యుల సమస్యల పరిష్కారానికి ఢిల్లీ స్థాయిలో కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుధాకర్ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కళింగ వైశ్య ప్రతినిధులు మాట్లాడుతూ సీతంరాజు సుధాకర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కళింగ వైశ్యుల సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరావు, రాష్ట్ర కలింగ వైశ్యుల కార్పొరేషన్ చైర్మన్ సూరిబాబు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య పాల్గొన్నారు

- వైఎస్సార్ సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా స్థానిక సాంకేతిక ఇంజినీరింగ్ కళాశాలలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్ర నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత, పార్టీ 6, 7 వార్డుల అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గాదె రోశిరెడ్డి, పిల్లా సత్యనారాయణ, కృష్ణమూర్తి పాత్రుడు పాల్గొన్నారు.

ఘనంగా బంగారమ్మ అనుపోత్సవం

పద్మనాభం: మండలంలోని తునివలసలో మంగళవారం బంగారమ్మ అనుపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిమలను గ్రామంలో ఊరేగించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర బంగారప్పుడు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. పరిసర ప్రాంతాలైన రెడ్డిపల్లి, శేరిఖండం, మద్ది, పద్మనాభం గ్రామాల నుంచే కాకుండా అనకాపల్లి, విజయనగరం నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా పరదేశమ్మ రథాల ఉత్సవం

పద్మనాభం: మండలంలోని పొట్నూరులో మంగళవారం పరదేశమ్మ రథాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. తల్లి రథాన్ని గ్రామ ప్రవేశం నుంచి చివర వరకు ఒకసారి, మిగతా ఏడు రథాలను మూడుసార్లు ఊరేగించారు. వీటిలో తల్లి రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం మహిళలు అమ్మవారి ఆలయానికి వెళ్లి పూజలు చేశారు.

గుర్తు తెలియని యువకుడు దుర్మరణం



ప్రమాద స్థలంలో యువకుడి మృతదేహం

పద్మనాభం: మండలంలోని పొట్నూరు నూకాంబిక చెరువు వద్ద మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని 30 ఏళ్ల యువకుని మృతదేహం పడి ఉంది. ఈ మృతదేహం వద్ద పొట్నూరు, తునివలస గ్రామాలకు చెందిన వారి రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొని ముందు భాగాలు నుజ్జుయి ఉన్నాయి.

మృతుని తలపై బలంగా గాయాలున్నాయి. ఈ ప్రమాదానికి ఎవరెవరు గురయ్యారు, మరణించిన యువకుడి వివరాలు తెలియరాలేదు. పద్మనాభం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహాలక్ష్మి జయంతి ఉత్సవాలు ప్రారంభం

కొమ్మాది: స్థానిక అన్నంరాజునగర్‌లో గల శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న శ్రీ మహాలక్ష్మి జయంతి ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీధర స్వామి తెల్లవారు జామున 4 గంటల నుంచి శ్రీ అష్టలక్ష్మి హోమం, ఉదయం 8 గంటలకు శ్రీ లక్ష్మీ నారాయణులకు విశేష పంచామృతాభిషేకం, సాయంత్రం సామూహిక కుంకుమార్చన, సహస్ర దీపాలంకరణ సేవ, సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు అన్నంరాజు సత్యనారాయణ, రమాదేవి దంపతులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఇస్కాన్‌లో పౌర్ణమి పూజలు



ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

కొమ్మాది: సాగర్‌నగర్ ఇస్కాన్‌లో గౌరీ పౌర్ణమి మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇస్కాన్ అధ్యక్షుడు సాంబాదాస్ ప్రభూజీ, మాతాజీ నితాయి సేవిని ఆధ్వర్యంలో సంకీర్తనలు, ప్రవచనాలు నిర్వహించారు. అనంతరం రాధాకృష్ణులు, సుభద్ర, బలభద్ర, జగన్నాథ స్వాములను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

16 నుంచి గీతం ఎక్స్‌లెన్స్ మీట్ - 23

కొమ్మాది: వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలతోపాటు క్రీడ, సాంస్కృతిక నైపుణ్యాలు వెలికి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ ఈ నెల 16 నుంచి 3 రోజులపాటు గీతం ఎక్స్‌లెన్స్ మీట్ - 23 నిర్వహించనున్నారని సీఈవో షేక్ సంషుద్దీన్ తెలిపారు. ఇందులో భాగంగా గీతం ప్రీమియర్ లీగ్ పేరిట క్రికెట్ పోటీలను వర్సిటీ క్రికెట్ స్టేడియంలో ప్రొఫెసర్ అమిత్ భద్ర మంగళవారం ప్రారంభించారు.

ఆడపిల్లలను చదివించే బాధ్యత తల్లులదే

డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభారాణి



డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభారాణిని సత్కరిస్తున్న మహిళ సమాఖ్య సభ్యులు

భీమునిపట్నం: ఆడ పిల్లలను చక్కగా చదివించాలని, అప్పుడే వారికి గొప్ప భవిష్యత్ ఏర్పడుతుందని, ఈ బాధ్యతను వారి తల్లులు తీసుకోవాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.శోభారాణి సూచించారు. మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు అన్ని రంగాల్లోనూ మంచి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. చాలా మంది ఉద్యోగాలు చేయడంతోపాటు, స్వయం ఉపాధి పొందుతూ గౌరవంగా జీవనం సాగిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఇక్కడి సమాఖ్యలోని మహిళలంతా తమ ఆడపిల్లలను తప్పనిసరిగా మంచి చదువు చదివించడం ఎంతో అవసరమని సూచించారు. వారికి మంచి ఉద్యోగాలు లభిస్తే భవిష్యత్ ఎంతో బాగుంటుందన్నారు. ఈ సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం సమాఖ్య మహిళలు ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కె.సత్యంనాయుడు, డీపీఎం వైదేహి, ఏపీఎం రంగారావు పాల్గొన్నారు.

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విశాఖ ఆంధ్ర మెడికల్ కాలేజ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శీలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మహిళలు మరింత ముందుకు రావాలని, దేశ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రిన్సిపాల్ మంజుల పాల్గొన్నారు.

మహిళలు అవకాశాలు అందిపుచ్చుకోవాలి

పద్మనాభం: మహిళలు ఆర్థిక స్వావలంబనలో ముందుండాలని డీఆర్‌డీఏ పీడీ శోభారాణి సూచించారు. వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో మంగళవారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంజలో ఉండి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో పి.రాధ, ఏరియా కో ఆర్డినేటర్ సత్యంనాయుడు, ఏపీఎం వి.ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గురు అమ్మవార్ల ఆలయ వార్షికోత్సవం



కోలాటం ప్రదర్శిస్తున్న శింగనబంద కళాకారులు



సంగివలస అమ్మవార్ల ఆలయంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: సంగివలస ముగ్గురు అమ్మవార్ల ఆలయ వార్షికోత్సవంలో భాగంగా అనుపోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పోలమాంబ, ముత్యమాంబ, మరిడిమాంబ అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవాదాయశాఖ డీవీస్ పార్కు లోపలి నుంచి బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూ లైన్లలో భక్తులను దర్శనాలకు పంపించారు. సాయంత్రం ఆలయం వద్ద పులివేషాలు, కోలాటం, నేలవేషాలు, బాణసంచా, నవదుర్గా అమ్మవార్ల ప్రదర్శన కన్నుల పండువగా జరిగింది. ఈ నెల 15న ఆలయ ఆవరణలో అమ్మవారి అన్నప్రసాదం పంపిణీ చేస్తామని ఈవో పి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. స్థానిక సిబ్బంది తాటికొండ రాంబాబు, కోరాడ శ్రీనుతోపాటు జిల్లాలోని వివిధ దేవాలయాల నుంచి సిబ్బంది పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

- మంగళవారం సాయంత్రం ముగ్గురు అమ్మవార్లను ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈవో పీఎస్ఎన్ మూర్తి స్వాగతం పలికారు. ఆయనవెంట భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, అక్కరమాని రామునాయుడు, శిల్లా కరుణాకరరెడ్డి, చిల్ల భాస్కర రెడ్డి, తమ్మిన రామలక్ష్మణ, బింగి హరికిరణ్‌రెడ్డి, జీరు సుజాత, చిల్ల సూర్యనారాయణరెడ్డి ఉన్నారు.

ఘనంగా ఆలయాల వార్షికోత్సవాలు

ఆనందపురం : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆలయాల వార్షికోత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. వేములవలసలో ఉన్న శ్రీ మురళీ కృష్ణ ఆలయం 15వ వార్షికోత్సవం కనులపండువుగా నిర్వహించారు. ఉదయం వేద పండితులచే స్వామి వారి కల్యాణ పూజ నిర్వహించారు. మధ్యాహ్నం రెండు వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు.

- శిర్లపాలెంలో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం 12వ వార్షికోత్సవాన్ని ధర్మకర్త బొప్పడాపు రామదాసు దంపతులు వైభవంగా నిర్వహించారు. బాబాకి క్షీరాభిషేకం, హోమం నిర్వహించారు. సాయంత్రం దీపోత్సవం నిర్వహించి, కోలాటాలతో స్వామి వారిని గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. మధ్యాహ్నం అన్నదానం, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

సుధాకర్ గెలుపుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సాగర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తాళ్లవలస జెడ్పీ హైస్కూల్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



తగరపువలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తగరపువలస: వైఎస్సార్‌సీపీ బలపరచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మేధావులు ఓటు వేయడం ద్వారా ప్రభుత్వం తలపెట్టిన మూడు రాజధానుల ప్రతిపాదనకు మద్దతు తెలియజేయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. ఆయన భీమిలి మండలం తాళ్లవలస జెడ్పీ హైస్కూల్, పెద్దిపాలెంలోని నారాయణ, వెల్లంకిలోని రవీంద్రభారతి విద్యా సంస్థల్లో మంగళవారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. అభివృద్ధిని ప్రభావితం చేయగల ఉపాధ్యాయులు విజ్ఞతతో ఆలోచించి సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా 95 శాతం మంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదన్నారు. విశాఖ రాజధాని అయితే పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగి వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, ఎంపీపీ దంతులూరి వాసురాజు, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పుడు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, బంక సత్యం, నాయకులు బోని సన్నిబాబు, జీవీ నారాయణ, చెల్లూరి నగేష్, పొట్నూరు చంద్రశేఖర్, సింగపూర్ బుజ్జిరాజు, చిల్ల హరి, అక్కరమాని అప్పలనాయుడు, దంతులూరి వేణు, కొల్లి కోటిరెడ్డి, గాడు తాతినాయుడు, నీలాపు సూర్యనారాయణ, ఎలమంచిలి మురళి, వెంపాడ సూరిబాబు, బొడ్డు దుర్గారావు, కోరాడ అప్పలస్వామినాయుడు, పిన్నింటి రమణ, ఉప్పాడ లక్ష్మణ, కంచరాపు శ్రీను, చెన్నా సత్యం, పడాల రాము తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ ఒకటో వార్డులో పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, కో ఆప్షన్ సభ్యురాలు కొప్పుల ప్రభావతి, వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, కొప్పుల రమేష్, పందిరి విజయ్, దుంప సాయిరెడ్డి, నీలాపు రామిరెడ్డి, తమ్మిన నరసింగరావు, బంక శ్రీను, వెంపాడ వెంకటరమణ, జీరు శ్రీనివాసరెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించారు.

కొమ్మాది: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, పార్టీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి అభ్యర్థించారు. సాగర్‌నగర్, ఎమ్ఐజీ అపార్టుమెంట్లలో ప్రచారం చేశారు. ఉప్పులూరి గోపి, బాలకృష్ణ, భాస్కర్, వంశీ పాల్గొన్నారు.

మహిళలే మహారాణులు



సంతపేట హైస్కూల్‌లో వేడుకల్లో మహిళలు

తగరపువలస: ప్రపంచ మహిళా దినోత్సవాన్ని భీమిలి అర్బన్, రూరల్ పరిధిలోని పలు పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను గౌరవిస్తూ వారిని ఘనంగా సత్కరించారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మహిళలకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ భారతదేశ కీర్తి పతాకను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన మహిళలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంతపేట అంబేడ్కర్ జీవీఎంసీ హైస్కూల్, మజ్జిపేట హైస్కూల్‌లో విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వై.జగన్నాథస్వామి, ఉషారాణి, దూడ రమేష్, శారద, రమ్య పాల్గొన్నారు.

'వేదిక'పై వేడుక

- మూడు రోజుల్లో 400 ప్రదర్శనలు
- జీ-20 సదస్సు జరిగే వరకు వీకెండ్‌లో మాత్రమే ప్రదర్శన



పాట పాడుతున్న దివ్యాంగుడు

బీచ్‌రోడ్డు : నగరవాసుల్లో ఉన్న ప్రతిభను చాటుకునేందుకు జీవీఎంసీ ఆధ్వర్యంలో 'వేదిక' ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆర్కే బీచ్ వేదికగా తమ టాలెంట్‌ను ప్రదర్శించే అవకాశం కల్పించింది. జీ-20 సదస్సు నేపథ్యంలో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని జీవీఎంసీ చేపట్టింది. మూడు రోజులుగా జరిగిన వైజాగ్ టాలెంట్ హంట్‌కు విశేష స్పందన లభించింది. 400లకుపైగా ప్రదర్శనలు జరిగాయి. ముగింపు రోజైన మంగళవారం దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఫ్లూట్, గిటార్ వంటి వాయిద్యాలు, పాటలు పాడుతూ ప్రతిభ చాటుకున్నారు.

ఇకపై ప్రతీ శని,ఆదివారాల్లో వేదిక

జీ-20 సదస్సు జరిగే వరకు ప్రతీ శని, ఆదివారాల్లో ఈ కార్యక్రమం ఆర్కేబీచ్ వద్ద నిర్వహించనున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ సన్యాసినాయుడు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు తమ పేర్లను నమోదు చేసుకొని ప్రదర్శన ఇవ్వవచ్చన్నారు.



డ్యాన్స్‌చేస్తున్న బాలిక

సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయ చెస్ పోటీలకు అనిట్స్ విద్యార్థులు



చెస్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో అనిట్స్ ప్రతినిధులు

తగరపువలస: తమిళనాడులోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఈ నెల 9 నుంచి 13 వరకు జరిగే సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయ చెస్ పోటీల్లో సంగివలస అనిట్స్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు పాల్గొననున్నారు. కంప్యూటర్ సైన్స్ నాలుగో సంవత్సరం విద్యార్థులు కె.సాయి శివ లోకేష్, ఎం.హర్షవర్ధన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం వీరిని ప్రిన్సిపాల్ కె.శ్రీరామకృష్ణ, విభాగాధిపతి పి.ఇ.ఎస్.ఎన్.కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ అభినందించారు.

ఉపాధ్యాయులకు వృత్తి నైపుణ్య శిక్షణ

విశాఖ విద్య: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సబ్జెక్టు టీచర్లకు లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం(లిప్)లో భాగంగా వృత్తి నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేశారు. జిల్లాలోని అన్ని స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో శిక్షణ నిర్వహించారు. మంగళవారం సైన్స్, హిందీ సబ్జెక్టుల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. వృత్తి నైపుణ్య శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సమగ్ర శిక్ష అభియాన్ ఏఎంవో ఎ. శ్రీనివాసరావు తెలిపారు. మూడు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు విజయవంతమయ్యాయన్నారు.